నేడు అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

బీఆర్ఎస్ నాయకుడు సిద్ధార్థ్ ముదిరాజ్

గోల్నాక, ఏప్రిల్ 16: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు అంబర్‌పేట డివిజన్ సన్నాహక స మావేశం నిర్వహిస్తున్నట్లు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తెలిపా రు. బుధవారం అంబర్‌పేట చెన్నారెడ్డినగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం సాయంత్రం 5గంటలకు అంబర్‌పేట న్యూపటేల్‌నగర్‌లోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌లు పాల్గొననున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి..

కాచిగూడ, ఏప్రిల్ 16: కాచిగూడ డివిజన్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ అన్నారు. బుధవారం సునార్ గల్లీ, మణియార్ పట్టి, తదితర ప్రాంతాల్లో ఆమె పాదయాత్ర చేసి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్, సంతోశ్, భీమ్ రాజ్, సూరి, రామకృష్ణ, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు .

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

గోల్నాక, ఏప్రిల్ 16: పార్టీ కోసం పనిచేసే ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. అంబర్‌పేట డివిజన్, నరేంద్రనగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రాగుల ప్రవీణ్ పటేల్ (42) గత ఏడాది గుండెపోటులో మృతి చెందిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇచ్చిన మాట ప్రకారం గత ఏడాది కాలంగా ప్రవీణ్ ముగ్గురు పిల్లల చదువు బాధ్యతలు స్వీకరించి చదివిస్తున్న ఎమ్మెల్యే .. ప్రవీణ్ భార్యకు రాంకీ సంస్థలో ఫీల్డ్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగం కల్పించి.. వారి కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.. కాగా.. బుధవారం ప్రవీణ్ మొదటి వర్ధంతి కార్యక్రమం అంబర్‌పేట ఎస్ఆర్జీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే.. ప్రవీణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి .. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రవీణ్ ముగ్గురు పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటూ వారు చదువు బాధ్యత తీసుకోవడంతోపాటు తాజాగా ప్రవీణ్ కుటుంబానికి తన వంతు సాయంగా రూ.3లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో కూడా పిల్లల చదువుతోపాటు వారి బాగోగులు చూసుకుంటూ అన్ని విధాలా ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, సిద్ధార్థ్ ముదిరాజ్, లవంగు ఆంజనేయులు, మధుసూదన్, మోర శ్రీరాములు ముదిరాజ్, రామారావు యాదవ్, వంజరి నాగరాజు, గెల్వయ్య, రాజేశ్, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పిల్లల చదువు బాధ్యత స్వీకరణ.. రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేత

బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ ప్రథమ వర్ధంతి సభలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

దివంగత బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

24 నుంచి పేరిణి నాట్య గురుశిష్య పరంపర శిక్షణ శిబిరం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా.మామిడి హరికృష్ణ, గజ్జెల రంజిత్‌కుమార్, తదితరులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 16 : తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ చేతుల మీదుగా రవీంద్రభారతిలోని ఆయన కార్యాలయంలో పేరిణి నాట్య గురుశిష్య పరంపర-2 కార్యక్రమం 45 రోజుల వేసవి శిక్షణా శిబిరం వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ వరంగల్ నుంచి వచ్చిన ప్రముఖ పేరిణి నాట్యాచార్యులు గురు గజ్జెల రంజిత్‌కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. భాషా సాంస్కృతిక శాఖ, నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ 45 రోజుల పేరిణి వర్క్‌షాపులో పేరిణి నాట్యంలో నూతన అంశాల రూపకల్పన, కొత్త కళాకారులకు తాళాలపై అవగాహన, కూర్పు, తదితర అంశాలతో ప్రత్యేమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఏప్రిల్ 24 నుంచి నిర్వహించే పేరిణి నాట్య గురువు శిష్య పరంపర-2 వేసవి శిక్షణ శిబిరం 45 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. పేరిణి నాట్యం కాకతీయుల కాలంనుంచి ఎంతో గొప్ప ఆదరణ, అభిమానం పొందిందన్నారు. పేరిణి నృత్యం తెలంగాణకే గర్వకారణమన్నారు. చాతరాజు , రాయబారపు శ్రవణ్‌రాజు, మార్కాల లోహిత్, తొడసం గురుదేవ్, బండారి వైష్ణవి, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

టోలీచౌకిలో ఎమ్మెల్యే పర్యటన

కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్ బుధవారం టోలీచౌకిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని.. పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 16

ముగిసిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

అతిథులను సత్కరిస్తున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ డీడీసీఓఏ ప్రిన్సిపాల్ చాయా నందిని, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీసుందరి

రవీంద్రభారతి,ఏప్రిల్ 16: వైద్య రంగంలో ఫిజియోథెరపి వైద్యం చాలా ముఖ్యమని, నేటి మానవుని దైనందినజీవితంలో అనేక రోగాల బారిన పడుతున్నారని, ఇందుకు ఫిజియోథెరిపి వైద్యం చాలా అవసరమని డీడీహెచ్,ఆర్‌సీ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వైఎస్ఎన్ మూర్తి అన్నా రు. బుధవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న దుర్గాబాయిదేశ్ ముఖ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ వైఎస్ఎన్ మూర్తి , గైనకాలిస్ట్ హెచ్ఓడీ డాక్టర్ మంజులరావు ఎండి, ప్రొఫెసర్ జోత్స తిరునగరి, ఐవైఆర్ కృష్ణారావు, డీడీసీఓఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చాయా నందిని, వైస్ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీసుందరి, తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పలువురు ఫిజియోథెరపి విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

హాస్టల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

జియాగూడ మాజీ కార్పొరేటర్ కృష్ణ జన్మదినం సందర్భంగా బుధవారం లంగర్‌హౌస్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందించారు. అలాగే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. – మెహిదీపట్నం

ఎమ్మెల్సీ దాసోజుకు అభినందనలు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీగా దాసోజు శ్రావణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం అనంతరం బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర బుధవారం ఆయనను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణ వర్గంలోని స్వర్ణకారుడైన దాసోజును ఎమ్మెల్సీగా నియమించడం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో విశ్వబ్రాహ్మణులకు అవకాశాలు కల్పించి ఉన్నత పదవులను కట్టబెట్టారన్నారు. ఆదేవిధంగా మధుసూదనాచారికి ఎమ్మెల్యే సీటు కేటాయించడంతో ఎమ్మెల్యేగా గెలుపొందారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్‌గా ఆయనను ఎన్నుకోవడం హర్షణీయమన్నారు. 2014లో శ్రీకాంత్‌చారి సైతం తెలంగాణ ఉద్యమంలో అమరుడైనాడని, ఆయన తల్లి శంకరమ్మను కేసీఆర్ ప్రోత్సహించారని తెలిపారు. జూలూరు గౌరీశంకర్‌తోపాటు తనను కూడా బీసీ కమిషన్ సభ్యులుగా నియమించినందుకు కేసీఆర్‌కు రుణపడిఉంటామన్నారు.

- కాచిగూడ : రాజకీయంగా, ఆర్థికంగా, అన్ని రంగాల్లో వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను మాజీ సీఎం కేసీఆర్ ఆదరించి, రెండు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చినందుకు విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రచారి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్‌ను అభినందించి, సన్మానించా రు. మిగతా రాజకీయ పార్టీలు విశ్వబ్రాహ్మణులను ఆదరించి, పదవులు కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు. విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగి చట్టసభలో అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘుతో పాటు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.
- గోల్నాక : ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ కుమార్ శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేయగా.. అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంజరి గంగరాజు, అబ్దుల్ మాలిక్, తదితరులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.
- ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్, తదితరులు .. ఆయనను శాసన మండలిలో కలసి శుభాకాంక్షలు తెలిపారు.
- అంబర్‌పేట : ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్‌కుమార్‌ను బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
- అబిడ్స్ : నూతన ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దాసోజు శ్రవణ్ కుమార్‌కు బీఆర్ఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, టీసీటీఎస్ మాజీ చైర్మన్ జగన్మోహన్ శాసనమండలి కార్యాలయం వద్ద దాసోజు శ్రవణ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు .

- నూతన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్‌కు గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆశిశ్ కుమార్ యాదవ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.
- మెహిదీపట్నం : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం కార్వాన్ నియోజకవర్గం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కోడూరి శ్రీధర్ సాగర్, తదితరులు సన్మానించారు.
- చార్మినార్ : ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ ప్రమాణ స్వీకారం అనంతరం పాతనగర నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ గుట్ట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, పుస్తె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించాలనుకునే పేరునే దరఖాస్తులో రాయండి

అంబర్‌పేట సర్కిల్ ఏఎస్ఓ దీప్తి

అంబర్‌పేట, ఏప్రిల్16 : ఎవరైతే రేషన్ కార్డులో పేరు తొలగించాలనుకుంటారో వారి పేరును మాత్రమే దరఖాస్తులో రాయాలని అంబర్‌పేట సర్కిల్ ఏఎస్ఓ దీప్తి పేర్కొన్నారు. పెండ్లి అత్తారింటికి వెళ్లినవారి పేరును కార్డులో నుంచి తొలగించాలనుకుంటే వారి ఒక్కరి పేరును మాత్రమే రాయాలని చెప్పారు. 'కూతురు పేరు తొలగించమంటే తల్లి పేరు తొలగించారు' అనే శీర్షికతో ఈ నెల 16న బుధవారం 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. అంబర్‌పేట సర్కిల్ సహాయ సరఫరాలశాఖ పరిధిలోని గోల్నాక అశోక్‌నగర్‌కు చెందిన కొండేరి జ్యోతి కి సంబంధించిన రేషన్ కార్డు నుంచి పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళ్లిన తన కూతురు సాగరిక పేరు తొలగించాలని కోరుతూ ఫిబ్రవరి 20న ఆమె దరఖాస్తు చేసింది. కూతురు సాగరిక బదులు అధికారులు జ్యోతి పేరును తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న జ్యోతి అధికారుల వద్దకు వెళ్తే పేరు చేరుస్తామని చెప్పి చేర్చలేదు. దీంతో ఆమె రాజీవ్ యువ వికాసం వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోలేకపోయింది. ఇదే విషయాన్ని 'నమస్తే తెలంగాణ' బుధవారం ప్రచురించింది. దీనికి ఏఎస్ఓ దీప్తి స్పందించారు. జ్యోతి తన కూతురుతు సాగరిక పేరు తొలగించాలని దరఖాస్తులో ఒకరి పేరు రాయకుండా సాగరిక, జ్యోతి ఇద్దరు పేర్లు రాశారని, అందువల్లనే జ్యోతి పేరు తొలగించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఆమె తమ దృష్టికి తీసుకురాగానే మళ్లీ పేరును రేషన్ కార్డులో చేర్చడానికి ప్రతిపాదించామని పేర్కొన్నారు. అయితే హైదరాబాద్ నగరంలో ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా ఆమె పేరును చేర్చలేక పోయామని, కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ ఆమె పేరును కార్డులో చేరుస్తామని స్పష్టం చేశారు. ఎవరైతే కార్డులో నుంచి పేరును తొలగించాలనుకుంటారో తొలగించే వారిపేరు మాత్రమే దరఖాస్తులో రాయాలని చెప్పారు. రెండు పేర్లు రాయొద్దన్నారు.

బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

కాచిగూడ, ఏప్రిల్ 16: ప్రభుత్వం బీసీలకు 42% కల్పించిన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించి, చట్టబద్ధత కల్పించాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరుతూ బుధవారం రాష్ట్ర నాయకులతో కలిసి ఆయన చాదర్‌ఘాట్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీసీల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని, అందుకే బీసీలు సంఘటితమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ నేమ్ కర్, భూషణ్ భాస్కర్, కృష్ణ, ప్రదీప్ గౌడ్, సత్యపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ యాదవ సంఘం అసెంబ్లీ నియోజవర్గాల అధ్యక్షుల నియామకం

అబిడ్స్/కాచిగూడ, ఏప్రిల్ 16: గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అసెంబ్లీ ని యోజకవర్గాల వారీగా అధ్యక్షుల నియమాకాలను చేపట్టారు. సంఘం అధ్యక్షుడు బోయిని వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జంట నగరాల్లో ఉన్న 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 19 నియోజకవర్గాలకు అధ్యక్షులను నియమించారు. బుధవారం జంబాగ్‌లోని యాదవ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో యాదవ సంఘం చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్, ట్రస్ట్ సభ్యులు కిషన్ యాదవ్, పాటేల్ క్రిష్ణ యాదవ్, బొల్లబోయిన గోపాల్ యాదవ్, ఏశం మనీశ్‌యాదవ్, అందెల శైలేందర్ యాదవ్, గోకుల రామారావు యాదవ్, సలహాదారులు పాండు యాదవ్, చిట్టబోయిన లడ్డూ యాదవ్, కన్నె రమేశ్ యాదవ్, గొడుగు శ్రీ నివాస్ యాదవ్ సమక్షంలో నియోజకవర్గాల వారీగా నియమించబడిన అధ్యక్షులకు నియామక పత్రా లు అందజేశారు. ఈ సందర్భంగా యాదవుల ఐక్యత, రాజ్యాధికారంలో వారి వాటా, యాదవుల అభివృద్ధి కోసం చర్చించారు.

గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం కమిటీ సభ్యులు ..

సలంద్రి చౌదరి, నిరంజన్ యాదవ్, సల్లా ఆనంద్ యాదవ్, పాటేల్ నవీన్ యాదవ్, కె.సంజయ్ కుమార్ యాదవ్, బొద్దం కిట్టు యాదవ్, బోడి అన్ను యాదవ్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ముచ్చెర్ల సత్య నారాయణ యాదవ్, మారబోయిన మధుసూదన్ యాదవ్, గొర్ల సాయిరాం యాదవ్, బత్తుల రమేశ్ యాదవ్, పసుపుల శైలేందర్ యాదవ్, గెల్లవేయిన అశోక్ యాదవ్, సల్లా శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

తెలంగాణ డైరీ ఆవిష్కరణ

తెలంగాణ డైరీని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్‌వీ మహేందర్ కుమార్ ఆవిష్కరించారు. బ్యాంకు స్ట్రీట్‌లోని తన కార్యాలయంలో బుధవారం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ లాల్ యాదవ్,యాదగిరి, వినోద్ యాదవ్, దత్తు, సురేశ్ ముదిరాజ్, శీలంసరస్వతి, రామచంద్ర రాజు, శ్రీనివాస్ యాదవ్, వాసుదేవరావు, ఉమా, కీర్తన, తదితరులు పాల్గొన్నారు. *–అబిడ్స్, ఏప్రిల్ 16*

యువత ఉద్యోగాల కల్పన దిశగా ఉద్యమించాలి

ఓయూ రిజిస్ట్రారర్ ఆచార్య జి.నరేశ్‌రెడ్డి

చార్మినార్, ఏప్రిల్ 16: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూసే బదులు, తామే పారిశ్రామిక వేత్తలుగా మారాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రారర్ ఆచార్య జి.నరేశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం సిటీ కాలేజీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సులో 'తెలంగాణ పర్యాటకం – వ్యాపార అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై అయన ప్రసంగించారు. తమతోపాటు ఇతరులకు ఉద్యోగాలను కల్పించే దిశగా యువత కృషి చేయాలన్నారు. కోవిడ్ ప్రభావంతో తీవ్ర నష్టాన్ని చవిచూసిన పర్యాటక రంగం మళ్లీ పునరుజ్జీవించడమే కాకుండా, పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ రాష్ట్రం ప్రయత్నిస్తున్నదన్నారు. టూరిజం పాలసీ 2025-30 ద్వారా రూ.15,000 కోట్ల పెట్టుబడులు, మూడు లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని ఆయన వివరించారు. యువతకు తగిన నైపుణ్యాలు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం కీలక ముందడుగని అభిప్రాయపడ్డారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఉస్మానియా వర్సిటీ సీనియర్ ఆచార్యులు చెన్నప్ప మాట్లాడుతూ.. భారతదేశంలో అత్యుత్తమ న్యాక్ గ్రేడ్ సాధించిన సిటీ కాలేజీని సదస్సు వేదికగా అభినందించారు. తెలంగాణలో అనేక ఆధ్యాత్మిక, చారిత్రక పర్యాటక కేంద్రాలు ఉండగా, వాటిని పరిరక్షించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. భారతీయ రైల్వే ఆహార సరఫరా, పర్యాటక సంస్థ జీఎం కిశోర్ మాట్లాడుతూ.. రైల్వే పర్యాటక రంగంలో నైపుణ్యం కలిగిన యువతకు అనేక ఉద్యోగ అవకాశాలున్నాయని తెలిపారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ ఆచార్యులు డా. యలమంచిలి రామకృష్ణ మాట్లాడుతూ.. పర్యాటక రంగం ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నాయని తెలిపారు. కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త డా. జె. నీరజ మాట్లాడుతూ.. హైదరాబాద్ భౌగోళికంగా అత్యుత్తమ ప్రదేశం కావడంతోపాటు, చారిత్రక కట్టడాలు, వంటకాల వంటి అనేక అంశాల కారణంగా పర్యాటకులను ఆకర్షిస్తున్నదన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాల భాస్కర్ మాట్లాడుతూ.. పర్యాటకరంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా సిలబస్ రూపొందించామని పేర్కొన్నారు. కామర్స్ మేనేజ్మెంట్ విభాగం అధ్యక్షుడు డా.కె.మల్లికార్జున రావు.. విభాగం అందిస్తున్న కోర్సులు, వివిధ సంస్థలతో చేసుకున్న ఒప్పందాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇఫత్ ఉన్నీసా, రవీంద్రబాబు, శిరీ ష, లలిత చైతన్య, సైదులు, కావ్య, అరుణ, నరేశ్, ఫ్లోరెన్స్, త్రిశూల్, రామారావుతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌పై నుంచిపడి వ్యక్తి మృతి

కార్వాన్, ఏప్రిల్ 16 : గుడిమల్కాపూర్, నవోదయ కాలనీలోని జలమండలి డివిజన్ కార్యాలయంలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కిన ఓ వ్యక్తి ప్రమాద వశాత్తు కింద పడి మృతి చెందాడు. ఈ సంఘటన గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. అరుణ్ అనే వ్యక్తి నవోదయ కాలనీ జలమండలి డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతని బంధువు కిశోర్ కుమార్(35) అప్పుడప్పుడు అరుణ్‌తో జలమండలి కార్యాలయానికి వచ్చేవాడు ఈ క్రమంలో బుధవారం కిశోర్‌కుమార్.. వరుసకుమామైన అరుణ్‌తో కార్యాలయానికి వచ్చాడు. అరుణ్ పనిలో నిమగ్నమై ఉండగా.. కిశోర్‌కుమార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ 2వ అంత స్థుపైకి ఎక్కాడు. అయితే.. ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు, 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది వచ్చి పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడు మామిడి పండ్లు తెంపే క్రమంలో కిందపడి ఉంటాడని స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి..

సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

కాచిగూడ, ఏప్రిల్ 16: కేంద్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించడానికి తక్షణమే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో బీసీ సంఘాల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. శాంతియుతంగా చేపట్టిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని త్వరలో ఉధృతం చేస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. కుల గణనపై బీజేపీ మంత్రులు, ఎంపీలు, సీనియర్ నాయకులు ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు..

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, గోపోజు రమేశ్ బాబు, తదితరులు

కాచిగూడ, ఏప్రిల్ 16: దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత డా. బీఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్ బాబు ఆధ్వర్యంలో రూపొందించిన మాల మహానాడు నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. అంబేద్కర్ కొందరికే కాదని, అందర